

# బైబిలు యొక్క సంకలనము


HTTP://WWW.BIBLENESTAM.COM

# చేవ్రాత ప్రతులు

- ప్రాచీన చేవ్రాత ప్రతులు అన్నీ కూడా ప్రధానముగా 3 బాషలలో వ్రాయబడినవి
    - హీబ్రూ / అరామిక్
    - గ్రీకు / లాటిన్
- వీటిని వ్రాియటానికి ఈ క్రింది పదార్ధములను ఉపయోగించారు
    - రాతిపలకలు
    - చర్మపు చుట్టలు
    - కోడెక్స్
    - మట్టిపలకలు
    - కుండపెంకులు
    - చెక్క లేదా మైనపు పలకలు
    - జంతు చర్మము
    - ప్యాపిరస్




# వ్రాయబడిన పద్ధతులు

- చాలా శతాబ్దాల వరకు ప్యాపిరస్ మీద వ్రాయటము వాడుకగా ఉండేది.
- కొన్ని సార్లు ప్యాపిరస్ కు ఒకవైపున, కొన్ని సార్లు రెండువైపులా వ్రాసేవారు
- దీనినే చుట్టలుగా చుట్టి బద్రము చేసేవారు
- ఒక్కో చుట్ట పొడవు 32-35 అడుగులు ఎత్తు 9-10 అంగుళాలు ఉండేది
- ప్యాపిరస్ తరువాత జంతు చర్మము, చుట్టలకు బదులు కోడెక్స్ (పుస్తక రూపము) ఉపయోగించినారు
- ముందురోజుల్లో సువార్తలు అన్నీ కలిపి ఒక కోడెక్స్ క్రింద, పౌలు పత్రికలు కలిపి ఒక కోడెక్స్ క్రింద చేసేవారు.
- తరువాతి రోజుల్లో బైబిలు అంతటినీ ఒక కోడెక్స్ చేసినారు
- కోడెక్స్ వినియోగము క్రీ.శ. 2వ శతాబ్దము నుంచి విరివిగా వాడుకలో ఉండేది
- క్రైస్తవులు లేఖనములు భద్రము చేయుట కొరకు వీటిని ఎక్కువగా ఉపయోగించేవారు

# హీబ్రూ బాష

- ఇది యూదుల యొక్క మాతృబాష.
- పాత నిబంధన చాలా బాగము హీబ్రూలో వ్రాయబడినది
- లేఖనములు హీబ్రూలో వ్రాయుట మోషేతో మొదలుపెట్టబడి పాత నిబంధనలోని అనేక ప్రముఖ వ్యక్తులు వ్రాసిరి
- హీబ్రూ బాష కుడి నుండి ఎడమకు వ్రాయబడేది
- వ్రాయబడిన విషయమును నిలువు వరుసలుగా అమర్చేవారు.
- ప్రతి అక్షరము క్రింద కొన్ని చుక్కలు, కొమ్ములు ఉపయోగించేవారు



# అరామిక్

- యేసుక్రీస్తు వారి కాలములో అరామిక్ బాష వాడుకలో ఉండేది
- సిరియా చుట్టుపక్కల ప్రాంతములు ఈ బాష వాడుకలో ఉండేది
- యూదులు బబులోను చెరకు వెళ్లినపుడు అరామిక్ బాషను ఉపయోగించేవారు
- ఈ బాషకు హీబ్రూ అక్షరములనే ఉపయోగించేవారు కాని పదములు వేరుగా ఉండేవి
- పాత నిబంధనలో యిర్మీయా, ఎజ్రా, దానియేలు, క్రొత్త నిబంధన కొన్ని బాగములు అరామిక్ బాషలో వ్రాయబడినవి



# గ్రీకు

- నూతన నిబంధన మొత్తము కూడా గ్రీకు కొయినే లిపిలో వ్రాయబడినది
- గ్రీకులో వ్రాయబడిన ప్రతులలో ౨ రకముల పద్ధతులు ఉపయోగించారు
  - యున్సియల్ – అక్షరములు కలిపి ఒకే వరుసలో ఖాళీ లేకుండా ప్రక్క ప్రక్కన వ్రాయటము
  - మినుస్కుల్స్ – అక్షరములు గొలుసుకట్టుగా, పదముల మధ్య ఖాళీతో వ్రాయటము





# బైబిలు కేనన్

- కేనన్ అనగా కొలబద్ద అని అర్దము. ఇది గ్రీకు పదము
- బైబిలునందు ఉంచవలసిన అధికారిక లేఖనముల యొక్క గుర్తింపు కొరకు ఉపయోగించబడినదే బైబిలు కేనన్
- వ్రాతప్రతులు కేనన్ యొక్క అధికారము పొందుటకు కొన్ని నిర్దిష్ట సూత్రములు పాటించిరి.
- కేనన్ యొక్క అవసరత
  - ఏవి దైవ ప్రేరిత లేఖనములో గుర్తించుటకు
  - తప్పుడు బోధల నుండి ప్రజలను కాపాడుటకు / వాటిని ఖండించుటకు
  - లేఖనములు కాల గర్భములో కలిసిపోకుండా ముందు తరములకు అందజేయుటకు
  - క్రైస్తవుల యొక్క సాహిత్యము నాశనము చేయబడాలని చక్రవర్తుల ఆజ్ఞలు ఇచ్చినపుడు ఏ గ్రంధములను జాగ్రత్తగా కాపాడాలో తెలిసికొనేందుకు
  - వేరే బాషలలోనికి తర్జుమా చేయాల్సి వచ్చినపుడు వేటిని తర్జుమా చేసి అధికారిక లేఖనము క్రింద అందజేయాలో తెలియజేయుటకు

# కేనన్ యొక్క సూత్రములు

- సంబంధిత గ్రంథము ఒక దైవ ప్రవక్త చేత వ్రాయబడి ఉండాలి
- సంబంధిత రచయిత మాటలు దేవుని కార్యముల చేత దృఢపరచబడాలి
- సందేశము దేవుని గూర్చిన సత్యమును తెలపాలి
- అది దేవుని శక్తితో నిండి ఉండాలి
- అది దేవుని ప్రజల చేత అంగీకరించబడాలి

# పాత నిబంధన కేనన్

- ఇప్పుడు ఉన్న రూపములోనికి పాత నిబంధన క్రీ.పూ. 9-10 శతాబ్దాల మధ్య యూద మత పెద్దల చేత తేబడినదని నమ్మకము
- క్రీ.శ. 90 లో జరిగిన జామ్నియా సమావేశములో పాత నిబంధన కేనన్ దృవీకరించబడినది
- హీబ్రూ పాత నిబంధన 3 బాగములుగా చేయబడినది.
  - ధర్మశాస్త్రము
  - ప్రవక్తలు
  - రచనలు
- ధర్మశాస్త్రము అధికారిక కేనన్ క్రింద క్రీ.పూ. 3వ శతాబ్దము నుండి పరిగణింపబడినది
- ప్రవక్తలు అధికారిక కేనన్ క్రింద క్రీ.పూ. 2వ శతాబ్దము నుండి పరిగణింపబడినది
- రచనలు అధికారిక కేనన్ క్రింద క్రీ.పూ. 100 నుండి పరిగణింపబడినది

# పాత నిబంధన కేనన్

- మొదటి పాతనిబంధనలో 22 పుస్తకములు ఉండేవి. తరువాత వీటిని 39 చేసారు.
- 1, 2 బాగములు కలిగిన వాటిని కలిపి ఒకే గ్రంధముగా (సమూయేలు, రాజులు....), 12 మంది ప్రవక్తలను ఒకే పుస్తకముగా పరిగణించేవారు
- అగష్టీను యొక్క సహకారముతో క్రీ.శ. 1546 లో పాత నిబంధన కేనన్ కు అపోక్రిప చేర్చబడినది.
- అపోక్రిప రోమన్ కాథలిక్ సంఘము ఆమోదము పొందినది కాని ప్రొటెస్టెంట్ వారు దానిని తిరస్కరించిరి
- మలాకీ తరువాత పరిశుద్దాత్మ ఇశ్రాయేలు నుండి వెడలిపోయెను అని, దేవుడు మరి ఏ ఇతర ప్రవక్త ద్వారా కూడా మాట్లాడలేదు అని యూదులు విశ్వసించిరి.

# స్క్రైబులు

- పాత నిబంధన కాలములో వీరు బైబిలు యొక్క క్రొత్త ప్రతులను చేతితో వ్రాయటము ద్వారా తయారు చేసేవారు.
- ఒక్కోసారి అసలు ప్రతిని ముందు పెట్టుకుని దాని నకలు తయారు చేసేవారు
- ఒక్కోసారి సమాజ మందిరపు అధికారి నోటితో చెప్తూ ఉండగా విని తర్జుమా చేసేవారు
- తర్జుమా చేసేవారికి కొన్ని నిర్దిష్ట నియమములు కలవు.
- ఒకసారి నకలు తయారుచేసిన తరువాత పాత ప్రతులను పవిత్ర పద్దతిలో దహనము చేసేవారు.
- క్రొత్త ప్రతి పాత ప్రతి కన్నా కూడా పవిత్రముగా ఎంచబడేది
- నియమములను అనుసరించి తర్జుమా చేయబడని ప్రతులను కూడా దహనము చేసేవారు.
- యూదులలో మసోరెట్ తెగకు చెందిన వారు ఈ భాద్యతలను చేపట్టేవారు.
- సుమారు క్రీ.పూ 500 నుంచి వీరు ఉన్నట్లు ఆధారములు ఉన్నవి.
- వీరి గురించి బైబిలు నందు 1దినవృత్తాంతములు 2:55 లో చూడగలము
- వీరు ఎంతో నిష్ఠ కలిగి ఈ పనిని జరిగించేవారు

# స్క్రైబులు – తర్జుమా నియమములు


- సమాజ మందిరపు చుట్ట పవిత్రమైన జంతువుల చర్మము మీదనే వ్రాయబడాలి
- ఒక యూదునిచే సమాజమందిరములో ఒక ప్రత్యేకమైన సంగతిని ఉద్దేశించి సిద్ధపరచాలి
- వీటిని పవిత్రమైన జంతువుల నుండి తీయబడిన దారములతో జత కలిపి కట్టాలి
- ప్రతి చర్మానికి ఒక ఖచ్చితమైన సంఖ్య గల నిలువ వరుసలు ఉండాలి. అవి కోడెక్స్ అంతటిలో సమానముగా ఉండాలి
- ప్రతి నిలువు వరుస 48-60 అడ్డ వరుసల మధ్య ఉండాలి. వెడల్పు కేవలము 30 అక్షరములే ఉండాలి
- ప్రతి ప్రతిలో ముందు వరుస గీతలు గీయాలి. వరుస లేకుండా మూడు మాటలు వ్రాయబడితే అది నిరుపయోగము
- సిరా నల్లదై ఉండాలి. ఎరుపు, ఆకుపచ్చ మరేరంగు వాడరాదు. సిరా నిర్దిష్టమైన పదార్థములతో మాత్రమే సిద్ధపరచబడాలి
- అసలు ప్రతికి కొద్దిగా కూడా తప్పిపోకూడదు
- ఏ ఒక్క అక్షరము, పదము కాని జ్ఞాపకము ఆధారముగా వ్రాయకూడదు. అసలు ప్రతి చూచే వ్రాయాలి
- ప్రతి హల్లుకు మధ్య ఒక దారము లేదా వెంట్రుకంత దూరము ఉండాలి
- ౨ బాగముల మధ్య, ప్రతి క్రొత్త బాగము మధ్య ౯ హల్లుల యెడము ఉండాలి

# స్క్రైబులు – తర్జుమా నియమములు

- ప్రతి గ్రంథము మద్య 3 వరుసల యెడము ఉండాలి
- మోషే 5వ గ్రంథము ఖచ్చితముగా 1 వరుసతో అంతమవ్వాలి. మిగతావాటికి వర్తించదు
- పూర్తి యూదుల దుస్తులు ధరించి కూర్చోవాలి
- తన శరీరమంతా శుబ్రపరచుకోవాలి
- అప్పుడే సిరాలో ముంచిన కలముతో దేవుని పేరు వ్రాయకూడదు
- దేవుని పేరు వ్రాస్తుండగా ఒకరాజు వచ్చి మాట్లాడినా కూడా పట్టించుకోకూడదు
- ప్రతిలో ప్రతి అక్షరము, ప్రతి పదము ఎన్నిసార్లు వస్తుందో లెక్కించి చూసేవారు.

# పాత నిబంధన మూల ప్రతులు

- అలెప్పో కోడెక్స్ (10వ శతాబ్దం నాటిది క్రీ.శ. 900)
- లెనిన్ గ్రాడ్ కోడెక్స్ (క్రీ.శ. 1010)
  - పై రెండు ప్రతులలో మొత్తము పాత నిబంధన కలదు
- కైరో కోడెక్స్ (క్రీ. శ. 895)
  - ప్రవక్తల గ్రంధములు కలవు
- ప్రవక్తల లెనిన్ గ్రాడ్ కోడెక్స్ (క్రీ.శ. 916)
  - దీనిలో యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు, చిన్న ప్రవక్తల గ్రంధములు కలవు
- బ్రిటిష్ మ్యూజియం ధర్మశాస్త్రము కోడెక్స్ (క్రీ.శ. 900)
- మృత సముద్రపు చుట్టలు (క్రీ.పూ. 100)
- సమరయ ధర్మశాస్త్రము (క్రీ.పూ. 400)
- అరామిక్ టార్గమ్ (క్రీ. శ. 500)
- సిరియనుల పెషిత్తా (క్రీ.శ. 1వ శతాబ్దం)
- లాటిన్ వల్గేట్ (క్రీ.శ. 390-405)
- గ్రీకు సెప్ట్యూవజింట్ (క్రీ.శ. 250)
- హెక్సాప్లా (క్రీ. శ. 231)




అలెప్పో కోడెక్స్ (క్రీ.శ. ౯౦౦)



లెనిన్ గ్రాడ్ కోడెక్స్ (క్రీ.శ. 1010)




కైరో కోడెక్స్ (క్రీ. శ. ౮౯౫)




బ్రిటిష్ మ్యూజియం ధర్మశాస్త్రము కోడెక్స్ (క్రీ.శ. ౯౦౦)



మృత సముద్రపు చుట్టలు (క్రీ.పూ. 100)




సమరయ ధర్మశాస్త్రము (క్రీ.పూ. 400)




అరామిక్ టార్గమ్ (క్రీ. శ. 500)





సిరియనుల పెషిత్తా (క్రీ.శ. 1వ శతాబ్దం)



లాటిన్ వల్గేట్ (క్రీ.శ. 390-405)



గ్రీకు సెప్టువజింట్ (క్రీ.శ. 250)



హెక్సాప్లా (క్రీ. శ. 231)

# పాత నిబంధన కేనన్

- పాత నిబంధన లేఖనములు పరిశుద్ధ లేఖనములుగా నూతన నిబంధనలో వర్ణించబడెను
  - లేఖనము (రోమీయులకు 4:3)
  - లేఖనములు (యోహాను 5:39)
  - పరిశుద్ధ లేఖనములు (రోమీయులకు 1:4, 2తిమోతి 3:14)
  - వ్రాయబడియున్నది (మత్తయి 4)
  - ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను (లూకా 24:44)
- చరిత్రకారుడైన జోసెఫస్ క్రీ.శ. 95 లో ఎపియన్ కు వ్యతిరేకముగా అనే తన పుస్తకములో యూదుల బైబిలు నందు పాత నిబంధనలో కల 22 పుస్తకములు ఉన్నాయని వ్రాశాడు. (ఇవి ఇప్పటి 39 పుస్తకములకు సమానము)
- క్రీ.శ. 3వ శతాబ్దములో ఒరిగెన్ అవే 22 పుస్తకముల జాబితా ఇచ్చినాడు
- క్రీ.శ. 4వ శతాబ్దములో జెరోము తన తర్జుమాలో 22 పుస్తకములనే అంగీకరించెను.
- పాత నిబంధన క్రొత్త నిబంధనలో 937 సార్లు ఉదహరించబడినది

# క్రొత్త నిబంధనలో పాత నిబంధన రిఫరెన్స్

| పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య | పుస్తకము పేరు | సంఖ్య |
|---|---|---|---|---|---|
| మత్తయి సువార్త | 102 | ఎఫెసీయులకు | 10 | హెబ్రీయులకు | 99 |
| మార్కు సువార్త | 39 | ఫిలిప్పీయులకు | 3 | యాకోబు | 17 |
| లూకా సువార్త | 68 | కొలొస్సయులకు | 3 | 1పేతురు | 22 |
| యోహాను సువార్త | 49 | 1దేస్సలోనీకయులకు | 2 | 2పేతురు | 12 |
| అపోస్తలుల కార్యములు | 96 | 2దేస్సలోనీకయులకు | 2 | 1యోహాను | 5 |
| రోమీయులకు | 75 | 1తిమోతి | 8 | 2యోహాను | 0 |
| 1కొరింఠీయులకు | 41 | 2తిమోతి | 2 | 3యోహాను | 0 |
| 2కొరింఠీయులకు | 13 | తీతుకు | 0 | యూదా | 8 |
| గలతీయులకు | 16 | ఫిలేమోనుకు | 0 | ప్రకటన | 245 |

# క్రొత్త నిబంధన మూల ప్రతులు


- కోడెక్స్ వాటికానస్ (క్రీ.శ. 325-350)
- కోడెక్స్ సినాయిటికస్ (క్రీ.శ. 340)
- కోడెక్స్ అలెగ్జాండ్రినస్ (క్రీ.శ. 450)
- కోడెక్స్ ఎఫ్రాయిూము రెస్క్రిప్టస్ (క్రీ.శ 345)
- కోడెక్స్ బెజే (క్రీ.శ. 450 / 550)
- కోడెక్స్ లాడియానస్ (క్రీ.శ. 500)
- కోడెక్స్ రెజియస్ (క్రీ.శ. 700)
- మృత సముద్రపు చుట్టలు
- సిరియన్ తర్జుమాలు (క్రీ. శ. 2వ శతాబ్దము)
- కాప్టిక్ (క్రీ.శ. 3/4 శతాబ్దము)
- లాటిన్ తర్జుమాలు (క్రీ.శ. 160)
- లాటిన్ వల్గేట్ (క్రీ.శ. 345)




కోడెక్స్ సినాయిటికస్ (క్రీ.శ. 340)




కోడెక్స్ వాటికానస్ (క్రీ.శ. 325-350)




కోడెక్స్ బెజే (క్రీ.శ. 450 / 550)




కోడెక్స్ అలెగ్జాండ్రినస్ (క్రీ.శ. 450)




కోడెక్స్ ఎఫ్రాయిూము రెస్క్రిప్టస్ (క్రీ.శ 345)



కోడెక్స్ లాడియానస్ (క్రీ.శ. 500)



కోడెక్స్ రెజియస్ (క్రీ.శ. ౭౦౦)



కాప్టిక్ (క్రీ.శ. 3/4 శతాబ్దము)

# నూతన నిబంధన కేనన్

- అతనేషియస్ క్రీ.శ. 367 సంఘములకు వ్రాసిన లేఖలో నూతన నిబంధనకు ఇప్పుడు ఉన్న 27 పుస్తకముల జాబితానే ఇచ్చారు.
- జెరోము, అగస్టీన్ కూడా ఇదే జాబితాను ఇచ్చినారు.
- పాలికార్ప్, అలెగ్జాండ్రియాకు చెందిన క్లెమెంట్, ఇగ్నేషియస్ ఇతర సంఘ పితరులు ఈ జాబితానే సమర్థించినారు
- ఆది సంఘ పితరులు తమ రచనలలో 36,000 కన్నా ఎక్కువ సార్లు క్రొత్త నిబంధన వచనములు ఉపయోగించినారు
- క్రీ.శ. 393లో జరిగిన సినడ్ ఆఫ్ హిప్పో చర్చి కౌన్సిల్ లో 27 పుస్తకముల నూతన నిబంధన జాబితా అధికారికముగా ధృవీకరించబడినది
- ప్రస్తుతము అందుబాటులో ఉన్న నూతన నిబంధన మూల ప్రతులు
  - గ్రీకు – 5,300
  - లాటిన్ వల్గేట్ – 10,000
  - మిగిలినవి – 9,300
  - మొత్తము – 24,600

# నూతన నిబంధన గురించి వ్రాసిన సంఘ పితరులు

| పితరుని పేరు | సువార్తలు | అపోస్తలుల కార్యములు | పౌలు పత్రికలు | ఇతర పత్రికలు | ప్రకటన | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| జస్టిన్ మార్టిర్ | 268 | 10 | 43 | 6 | 3 | 330 |
| ఇరేనేసియస్ | 1,038 | 194 | 499 | 23 | 65 | 1,819 |
| అలెగ్జాండ్రియా క్లెమెంట్ | 1,017 | 44 | 1,127 | 207 | 11 | 2,406 |
| ఒరిగెన్ | 9,231 | 349 | 7,778 | 399 | 165 | 17,922 |
| టేర్టూలియన్ | 3,822 | 502 | 2,609 | 120 | 205 | 7,258 |
| హిప్పోలిటస్ | 734 | 42 | 387 | 27 | 188 | 1,378 |
| యుసేబియస్ | 3,258 | 211 | 1,592 | 88 | 27 | 5,176 |
| మొత్తము | 19,368 | 1,352 | 14,035 | 870 | 664 | 36,289 |

# అపోక్రిప తిరస్కరణకు కారణములు

- ఇవి మొత్తము 14 పుస్తకములు. కేవలము రోమన్ కాథలిక్ బైబిలు నందు మాత్రమే ఉండును
- ఫీలో ఎప్పుడూ వీటిని దైవ ప్రేరిత గ్రంథము వలే ఎప్పుడూ ఉదాహరించలేదు
- జోసెఫస్ కూడా అపోక్రిపను లేఖనాలుగా పరిగణించలేదు
- నూతన నిబంధన రచయితలు కాని, యేసుక్రీస్తు కాని ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు
- జామ్నియా యూదా పండితులు గుర్తింపు ఇవ్వలేదు
- క్రీ.శ. 4 శతాబ్దాలుగా ఏ క్రైస్తవ మండలి కూడా వీటిని ప్రేరిత గ్రంధాలుగా గుర్తించలేదు
- ఆది సంఘపు పితరులు అనేకులు వ్యతిరేకముగా పలికారు
- జెరోము కూడా వీటిని గుర్తించలేదు.
- సంఘ సంస్కరణ దినములలో అనేకులు వీటిని తిరస్కరించారు. అందుకే ప్రొటెస్టెంట్ బైబిలు నందు వీటిని చేర్చలేదు

| పుస్తకము పేరు | పుస్తకము పేరు |
|---|---|
| 1యెస్ద్రాస్ | బారూకు |
| ౨యెస్ద్రాస్ | మనస్సే ప్రార్థన |
| తోబీతు | 1 మక్కబీయులు |
| యుదీతు | ౨ మక్కబీయులు |
| ఎస్తేరు (అదనపు రచనలు) | సూసన్న |
| జ్ఞానము | బేలు దేవత ఘటసర్పము |
| సీరా | 3 హెబ్రీ బాలల గీతము |